రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్
H.No.3-2-798, S.T.U. Bhavan, Kachiguda, Hyderabad - 500 027
STU

# ఉద్యోగుల హెల్త్‌కార్డులు – మార్గదర్శకాలు

గత నాలుగేళ్లుగా పలు సమావేశాలు, చర్చలకే పరిమితం అయినా హెల్త్‌కార్డులు ఎట్టకేలకు ఉత్తర్వులు విడుదలయ్యాయి. పలు సమావేశాల్లో యస్.టి.యు. గట్టిగా చేసిన పలు ప్రతిపాదనలు, ప్రాతినిధ్యాలు జీవోలో కొన్ని చోటుచేసుకున్నాయి. మరికొన్ని ప్రధానమైనవి సాధించుకోవాల్సి ఉంది.

**ఉద్యోగుల ఆరోగ్య పథకము (EHS) : G.O. Ms. No. 174, dt. 01.11.2013** ద్వారా ప్రభుత్వం ఈ దిగువ తెలిపిన ఉత్తర్వులతో కూడిన **ఉద్యోగుల ఆరోగ్య పథకము (EHS)** మరియు తక్షణ అమలు అంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ పథకం (మార్గదర్శకాలు)ను నగదు రహితంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మరియు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల కొరకు ప్రస్తుతం కొనసాగుతున్న APIMA Rule 1972 ననుసరించి మెడికల్ రీయింబర్స్‌మెంట్ సిస్టమ్ స్థానంలో ప్రవేశపెట్టడం జరుగుతూ అదనపు సౌకర్యాలుగా post-operative care and treatment of chronic diseases which do not require hospitalization and treatment in empanelled hospitals.

**2. Coverage**:

**4.1.1 లబ్ధిదారులు :**

**a) Serving employees:**

1. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు
2. Provincialised employees of local bodies.

b) Retired employees:

1. All Service Pensioners
2. Family pensioners
3. Re-employed service pensioners

**4.1.2: ఈ దిగువ వారికి పథకం వర్తించదు.**

a) ఇతర ఇన్సూరెన్స్ పథకం పరిధిలోగల వారు ఎవరైతే CGHS,ESIS, Railways, RTC., Aarogya Bhadratha of Police Department and Aarogya Sahayatha of Prohibition & Excise Department;

b) Law officers (Advocate General, State Prosecutors, State Counsels, Government Pleaders and Public Prosecutors);

c) సాధారణ & రోజు వారి వేతనదారులు, d) సొంత తల్లిదండ్రులు ఎవరైతే దత్తత తల్లిదండ్రులు కలవారు e) స్వతంత్ర పిల్లలు f) IAS అధికారులు & IAS పెన్షనర్లు

**4.1.3: ఈ దిగువ తెలిపిన ఉద్యోగి కుటుంబ సభ్యులు ఆరోగ్య పథకంనకు అర్హులు:**

ఎ) ఆధారిత తల్లిదండ్రులు (దత్తత తీసుకొనిన లేదా జన్మతహా), బి) చట్టపరంగా వివాహమాడిన భార్య, మగ ఉద్యోగి / పెన్షనర్‌లకు, సి) మహిళా ఉద్యోగి / పెన్షనర్ భర్త, డి) సర్వీసు పెన్షనర్‌ల విషయములో Dependents of family pensioners కూడా అర్హులే.

**4.1.4: ఆధార పడుటకు అర్థము :**

ఎ) తల్లిదండ్రుల విషయము : ఉద్యోగిపై జీవనోపాధికై ఆధారపడిననూ, బి) నిరుద్యోగ కూతురు: ఎవరైతే అవివాహిత లేదా వితంతువు లేదా విడాకులు లేదా diseases, సి) నిరుద్యోగ కొడుకు : వయసు 25 సంవత్సరాల లోపు గల వారు, డి) అంగవైకల్యం కలిగి ఉద్యోగం చేయుటకు అనర్హులైనవారు.

*(Contd...2)*

**4.1.4: చేకూరు లబ్ధి BENEFITS COVERED :**

**4.2.1. In-Patient Treatment:** ఎ) జాబితాలో చూపబడిన వ్యాధులకై empanelled తో ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్ చికిత్స చేసుకొనవచ్చు, బి) శస్త్ర చికిత్స లేదా వైద్య చికిత్స (ailments) పొందిన తరువాత follow-up treatments తీసుకోవచ్చు, సి) EHS రోగులకు IP treatment అవసరమైనచో empanelled ఆస్పత్రిలో నగదు రహిత సేవలు పొందవచ్చు, డి) AHCT ని చెందిన ఆరోగ్య మిత్రం empanelled ఆస్పత్రిగా సహాయంగా మరియు సదుపాయాలు పొందుటకు EHS రోగులకు సమయానుసారంగా రిజిస్ట్రేషన్‌నుండి డిస్‌ఛార్జివరకు సలహాలు ఇస్తారు, ఇ) నెట్‌వర్క్ ఆస్పత్రులు వారి సిబ్బందిలో ఒకరిని EHS liaison సహాయకానికి EHS రోగులకు సహాయపడుదురు.

**4.2.2.1 :** ఓపి వైద్యం నుండి ముందుగా పేర్కొను దీర్ఘకాలిక వ్యాదులకు నోటిఫై ఆస్పత్రిలో అందిస్తారు. దీనికి సంబంధించిన బడ్జెట్ ఉత్తర్వులు నోటిఫై ఆస్పత్రులకు నేరుగా అందిస్తారు.

***4.3 FINANCIAL COVERAGE***

ఎ) ఉద్యోగులు, పెన్షనర్లు మరియు వారి ఆధారిత కుటుంబ సభ్యులు ఇది వరకు ఏ విధంగానైతే APIMA Rules, 1972 ను అనుసరించి ప్రతి ఏపిసోడ్ అనారోగ్యంనకు పొందుచుట రూ. 2 లక్షలకు అర్హులు. రూ. 2 లక్షల పైబడినప్పటికీ నగదురహిత వైద్యం కొనసాగును. ఏ నెట్‌వర్క్ ఆస్పత్రి వైద్యం నిరాకరించుటకు లేదు. బి) రూ. 2 లక్షల పైబడిన ప్యాకేజీ రేట్ గల వైద్యంనకు యూనిట్ రూ. 2 లక్షలు ఉండదు. సి.ఇ.వో., ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ రూ. 2 లక్షల పైబడినవాటికి సంబంధించిన బిల్లులను టెక్నికల్ కమిటీ ఆమోదానంతరం మంజూరు చేస్తారు.

**5. HOSPITALS:**

ఎ) AHCT నిబంధనలు పాటించు విధంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆస్పత్రుల జాబితాను www.ehf.gov.inలో ఉంచుతారు. బి) Empanelled ఆస్పత్రులు అవకతవకలకు పాల్పడిన లేదా misuse చేసినా ఆస్పత్రిని బ్లాక్ లిస్టులో ఉంచుతూ మొత్తం సొమ్మును తిరిగి రాబట్టి క్రిమినల్ చర్యలు చేపట్టబడును. సి) ఎవరైనా లబ్దిదారులు అవకతవకలకు పాల్పడినా లేదా దుర్వినియోగం చేసినా A.P. C.S. (CCA) Rules, 1991 ప్రకారం చర్యలు తీసుకోబడును.

**5.2. Hospital Payments**

ఎ) చెల్లింపులు ఆమోదించిన ప్యాకేజీ రేటు ప్రకారం జరుగును. బి) ఆస్పత్రిలో చేరిన రోజు నుండి డిస్‌చార్జి అయిన 10 రోజుల వరకు అందించిన దానికి ఒక ప్యాకేజీగా భావిస్తారు. బి) ప్యాకేజీలో investigations, medicines, implants, consumables, diet, post-operations / post-treatment complications and follow up care arising from the therapeutic intervention.

**6. FINANCING:**

**పథకం యొక్క ఆర్థిక సర్దుబాటులు**

**6.1 : పథకం అమలు :** పథకం అమలు మొత్తం 60% ప్రభుత్వం భరిస్తుండగా 40% ఉద్యోగ, పెన్షనర్ల contribution.

**6.2 : నెలవారి కంట్రిబ్యూషన్**

| Slab | Pay Grades | Amount |
|---|---|---|
| Slab A | I to IV, | Rs. 90/- |
| Slab B | V to XVII | Rs. 90/- |
| Slab C | XVIII to XXXII | Rs. 120/- |

Slab-A and Slab-B వారికి semi-private వార్డులకు అర్హులు, Slab- C వారు private వార్డులకు అర్హులు.

సర్వీసు, పెన్షనర్ లేదా కుటుంబ పెన్షనర్లకు సర్వీసు నుండి రిటైర్ అయినప్పుడు గల వేతన గ్రేడ్‌ననుసరించి ఉండును.

**6.3 :** ఒక వేళ భార్య, భర్తలు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు లేదా సర్వీసు పెన్షనర్లు అయిననూ ఎవరో ఒకరి కంట్రిబ్యూషన్ మాత్రమే సరిపోతుంది. ఇట్టి సందర్భాలలో అభ్యర్థి తన స్పౌస్ ప్రభుత్వ ఉద్యోగి లేదా సర్వీసు పెన్షనర్ అని ఎంప్లాయి కోడ్/ పెన్షనర్ కోడ్‌తో సహా ధృవీకరించాలి.

**6.4 :** పథకంనకు సంబంధించిన ఖర్చులను పథకం కొనసాగుటకు 6 నెలల తరువాత సమీక్షిస్తారు.

***(Contd...3)***

**7. IMPLEMENTATION MECHANISM (అమలుకు చర్యలు) :**

**7.1 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యవేక్షణలో ఆరోగ్య శ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ ఈ పథకంను అమలు చేస్తారు.

**7.2 :** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో గల స్టీరింగ్ కమిటీ పథకం అమలును సమయానుసారంగా రివ్యూ చేస్తుంది. స్టీరింగ్ కమిటీ వరుస సమావేశాల ద్వారా పథకం గురించి చర్చించడం, మార్పుల గూర్చి సమీక్షిస్తుంది. స్టీరింగ్ కమిటీలో సభ్యులుగా 40% మందిని ఉద్యోగులు, పెన్షనర్ల నుండి, 60% ప్రభుత్వం నుండి నియమిస్తూ సాధారణ పరిపాలన విభాగం ఉత్తర్వులు విడుదల చేయును.

**8 :** సి.ఇ.వో. ఆరోగ్యశ్రీ ట్రస్టు పథకం అమలుకు సంబంధించిన ఖర్చుచేయడం మరియు EHS బడ్జెట్‌ను స్వీకరించడం జరుగుతుంది.

**9 :** పూర్తి నిర్వహణ నిబంధనలను ప్రభుత్వం సమయానుసారంగా విడుదల చేస్తూ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అదే విధంగా ఔట్ పేషెంట్ వైద్యం గురించి ప్రత్యేక నిబంధనలు విడుదలగును.

**10 :** ఉత్తర్వుల అమలుకై తదుపరి చర్యలు చేపట్టుటకు వివిధ శాఖలకు ఆదేశాలివ్వబడును.

**11 :** ఈ ఉత్తర్వులు తేది: 05.12.2013 నుండి అమలులోకి వస్తాయి.

**12 :** ఈ ఉత్తర్వులు ఆర్థిక శాఖ U.O.No.360/A1/Expr.M&H.I/2013, Dated: 26/10/2013 ననుసరించి **Dr. P.K. MOHANTY, CHIEF SECRETARY TO GOVERNMENT** గారిచే ఆమోదించబడినవి.

**ఆరోగ్య కార్డుల జారీ :**

- 1. సర్వీసు పుస్తకము పేజీ 1 మరియు 2 జిరాక్స్ ప్రతులు (కొత్త నమూన సర్వీసు పుస్తకము అయినచో 4, 5వ పేజీల ప్రతిని జతచేయాలి).
- ఫోటో
- ఆధార్‌కార్డు లేక ఆధార్‌కార్డు నెంబర్ ప్రతిని జతచేయాలి

**శాశ్వత ఆరోగ్య కార్డు :**

**ఈ క్రింద తెలిపిన విధంగా శాశ్వత ఆరోగ్యకార్డులు జారీ చేయబడును**

- (AHCT) ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అప్లికేషన్ పరిశీలన,
- AHCT ద్వారా పరిశీలించబడిన అప్లికేషన్‌ను సంబంధిత డ్రావింగ్ అధికారులకు, STO, DTO and APPO (పెన్షనర్లకు) పంపబడును. వీరు పరిశీలించిన అనంతరం స్వీకరణ లేదా నిరాకరణ జరుగును.
- పరిశీలన జరిగిన దరఖాస్తును ఆన్‌లైన్ చేయబడును. తద్వారా ఆరోగ్య కార్డులు జారీ అగును
- ఉద్యోగి ఇచ్చిన ఆప్షన్ ప్రకారంగా ముద్రించబడిన ఆరోగ్య కార్డులు (CIC - card Issues Centres) ద్వారా పొందవచ్చు. ఇట్టి సమాచారాన్ని SMS ద్వారా సంబంధిత ఉద్యోగికి తెలియజేయబడును.
- ఆరోగ్య కార్డు పొందుటకు ఉద్యోగియొక్క కుటుంబ సభ్యులందరూ (ప్రతి ఒక్కరూ కూడా) CIC వెళ్లి వేలు ముద్రలు పెట్టాలి.
- శాశ్వత ఆరోగ్యకార్డుల జారీ, బయోమెట్రిక్ వేలు ముద్రల ఆధారంగా (EHS - Employees Health Scheme) ఆధార్‌కార్డు నంబర్‌తో సహా సంబంధిత జిల్లా కలెక్టర్ పేర జారీ చేయబడును.
- CIC అందిన అప్లికేషన్‌ను 30 రోజుల వ్యవధిలో, బయోమెట్రిక్ ఆరోగ్య కార్డులు ఉద్యోగులకు మరియు పెన్షనర్లకు, ఆధార్‌నెంబర్ మరియు పూర్తి సమాచారంతో జారీ చేయబడును. (ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఒక CIC ఏర్పాటు చేస్తారు. CIC ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్ణయిస్తారు.
- బయోమెట్రిక్ కార్డుల జారీ CIC లో నిరంతర ప్రక్రియ దీనిని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టువారు నిర్వహిస్తారు.

**తాత్కాలిక ఆరోగ్య కార్డులు :**

- శాశ్వత కార్డుల జారీలో జాప్యమున్న సందర్భంగా తాత్కాలిక ఆరోగ్య కార్డులు పొందవచ్చును. ఆరోగ్యశ్రీ ట్రస్టు వారు ఉద్యోగి అప్లికేషన్‌ను పరిశీలించిన తర్వాత జారీ చేయబడును. ఉద్యోగులు దీనిని అంతర్జాలము ద్వారా పొందవచ్చును. ఇందుకోసం రూ. 25/- మీసేవా కేంద్రాలలో చెల్లించాలి.

*(Contd...4)*

- ♦ తాత్కాలిక కార్డులు 90 రోజులు లేదా శాశ్వత కార్డు జారీ వరకు లేదా అప్లికేషన్ తిరస్కరణ జరుగు వరకు ఇందులో ఏది ముందు అయితే అంత వరకు పనిచేస్తాయి.
- ♦ తాత్కాలిక కార్డులు పొందిన వారు ప్రభుత్వం సూచించిన empanelled ఆస్పత్రులలో మాత్రమే చికిత్సకు అర్హులు. www. aarogyasri.gov.in.
- ♦ Health, Medical and Family Welfare Dept. వారు సమగ్ర సమాచారాన్ని, సమయానుగుణంగా సూచిస్తారు.
- ♦ సంబంధిత శాఖల అధికారులు, G.O. Ms. No. 186, dt. 18.04.2012 అమలు తీరును సమీక్షిస్తూ, అప్లికేషన్స్ నమోదును సంబంధిత పరిపాలన అధికారులకు రిపోర్టు పంపాలి.
- ♦ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, సాధారణ పరిపాలన విభాగం, ప్రభుత్వ కార్యదర్శి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్, కమిషనర్ పౌర సరఫరాలు, ముఖ్య కార్యదర్శులు, ఆరోగ్యశ్రీ ట్రస్టు, డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ & అకౌంట్స్, జిల్లా కలెక్టర్‌లు పే అకౌంట్ అధికారులు మరియు అన్ని ఉన్నత శాఖలాధికారులు తగు చర్యలు గైకొనాలి.
- ♦ FINANCE U.O.No.360/A1/Expr.M&H.I/2013, Dated: 26/10/2013 ననుసరించి ఉత్తర్వులు వెలువడినాయి.

**యస్.టి.యు. ప్రధాన డిమాండ్స్:**

1) 010 హెడ్ ద్వారా జీతాలు పొందుచున్న మున్సిపల్ టీచర్లకు, 9వ పీఆర్సీ రెకమండ్ చేసిన ఎయిడెడ్ టీచర్లకూ హెల్త్‌కార్డులు వర్తింపు చేయాలి.
2) వైద్యానికి ఎంత ఖర్చు అయినప్పటికీ షరతులు లేకుండా కార్డు హోల్డర్స్‌కు మెరుగైన చికిత్స సౌలభ్యం కల్పించాలి.
3) అన్ని రెఫరల్ హాస్పిటల్స్‌లో షుగర్ తదితర వ్యాధులన్నింటికీ ఓపీ సౌకర్యం కల్పించాలి.
4) మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయుల అత్తమామలకు/తల్లిదండ్రులకు షరతులు లేకుండా అమలు చేయాలి.
5) ఎ.పి. సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్య సంఘాల ప్రాతినిధ్యంతో "ట్రస్ట్"ను ఏర్పాటు చేయాలి.
6) ప్రభుత్వం నుండి జీతాలు, గౌరవ వేతనం పొందుచున్న అందరికీ కార్డుల పథకం విస్తరించాలి.

**తేది: 04.11.2013**

**– రాష్ట్రోపాధ్యా సంఘం, ఆం.ప్ర, [STUAP]**
**హైదరాబాద్**